ప్రజాశక్తి

బుధవారం 17 జనవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కాళ్లు దువ్విన కోళ్లు

- పట్టించుకోని పోలీసులు
- ఉత్సవాలను తలపించిన బరులు
- చేతులు మారిన రూ. 200 కోట్లు
- పెరిగిన బరులు, కోసుల రుసుం
- యథేచ్ఛగా జూద క్రీడలు
- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సంక్రాంతి సాంస్కృతి సంప్రదాయాల ముసుగులో కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు కోడి పందేలు, జూద క్రీడలు యథేచ్ఛగా సాగాయి. ప్రతి మండలంలోనూ తక్కువగా ఒకటి నుంచి మూడు వరకు ఉత్సవాలను తలపించేలా సకల సౌకర్యాలతో బరులు ఏర్పాటు చేశారు. బరులకు వచ్చే వారి అవసరాలను తీర్చేందుకు బిర్యాని పాయింట్లు, టిఫిన్ దుకాణాలు ఏర్పాటు చేశారు. స్థానిక పందెం రాయుళ్లు, జూద క్రీడల వ్యసనపరులతో పాటు హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు తమ సమీప ప్రాంతాల్లోని బరుల వద్దకు ఖరీదైన కార్లు, ద్విచక్రవాహనాలపై భారీ సంఖ్యలో చేరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 45 ప్రాంతాల్లో మూడు రోజులు పాటు జరిగిన పందేలు, జూద క్రీడల్లో రూ. 200 కోట్లకుపైగా చేతులు మారినట్లు సమాచారం. పోలీసులకు కట్టాలని చెబుతూ ఎక్కడికక్కడ బరులు, పేకాట కోసుల వద్ద నిర్వహకులు ఫీజులు వసూలు చేశారు. గతం కన్నా ఈ ఏడాది 20 శాతం ఫీజులు పెంచారని పందెం రాయుళ్లు, జూదరులు చెబుతున్నారు. బెల్ట్ షాపులు నియంత్రించామని ప్రభుత్వం చెబుతున్నా కోడి పందేల బరుల వద్ద నిర్వహకుల సమక్షంలోనే మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయి.

ఈ ఏడాది బాపులపాడు మండలం అంపాపురంలో భారీ స్థాయిలో కోడి పందేలు, జూద క్రీడలు జరిగాయి. ఇక్కడ ఒక్క చోటే మూడు రోజుల్లో రూ.50 కోట్లకుపైగా చేతులు మారాయి. ఆ తర్వాత గుడివాడ, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో (మిగతా 6లో)

విజయవాడ 61వ డివిజన్‌లో బహుమతులు అందజేస్తున్న సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

యనమలకుదురులో బహుమతులు అందజేస్తున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబు

ప్రజా సంఘాల ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు

... వార్తలు లోపలి పేజీల్లో

నాల్గో జాబితాపై ఉత్కంఠ

- అభ్యర్థుల ఖరారుపై అధిష్టానం కసరత్తు
- సీటు దక్కుతుందో లేదోనని వైసిపి నేతల్లో ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా వైసిపిలో ఉత్కంఠ నెలకొంది. 2024 ఎన్నికల అభ్యర్థులకు సంబంధించి ఇప్పటి వరకు మూడు జాబితాలను విడుదల చేసిన వైసిపి తదుపరి జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. పండుగ తర్వాత నాలుగో జాబితా ఖరారు చేయనున్న నేపథ్యంలో ఎవరికి స్థానాలు కేటాయిస్తారనే దానిపై ఉత్కఠ నెలకొంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి రెండు అసెంబ్లీ స్థానాలతో పాటు విజయవాడ పార్లమెంట్ స్థానాన్ని ఖరారు చేశారు. 27 మంది అభ్యర్థులతో విడుదల చేసిన రెండో జాబితాలో ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి రెండు స్థానాల ఇన్‌ఛార్జీలను ప్రకటించింది. విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు విజయవాడ వెస్ట్ నియోజక వర్గం స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మాజీ మంత్రి విజయవాడ వెస్ట్ సిట్టింగ్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకు విజయవాడ సెంట్రల్ స్థానాన్ని, ముస్లిం నేత షేక్ ఆసిఫ్‌కు విజయవాడ పశ్చిమ స్థానాన్ని ఖరారు చేస్తూ ఆ పార్టీ పెద్దలు నిర్ణయించారు. 21 మంది అభ్యర్థులతో కూడిన (మిగతా 6లో)

సమ్మె శిబిరంలోనే పండుగ

మచిలీపట్నంలో పిండి వంటలు చేస్తున్న అంగన్‌వాడీలు

36వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 36వ రోజుకు చేరుకుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా సమ్మె శిబిరంలోనే పిండి వంటలు నిర్వహించి నిరసన తెలిపారు. అలాగే క్రీడల్లో పాల్గొన్నారు. పలుచోట్ల ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హరిదాసుకు తమ సమస్యలను విన్నవించారు.

... వార్తలు లోపలి పేజీల్లో

భావితరాలకు స్ఫూర్తిదాయకంగా స్మృతివనం



ప్రజాశక్తి-విజయవాడ

భావితరాలకు స్ఫూర్తిదాయకంగా విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దుతున్నట్లు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అన్నారు. స్వరాజ్య మైదానంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. విగ్రహ నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన థియేటర్లో అంబేద్కర్ జీవిత గాథను సమగ్రంగా వివరించేలా రూపొందించిన లఘు చిత్రాన్ని ఆయన వీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభలో వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విగ్రహావిష్కరణ చేస్తారని చెప్పారు. విగ్రహ ప్రాంగణంలో ఆడిటోరియం, అంబేద్కర్ జీవిత కాలంలో వినియోగించిన వస్తువులతో మ్యూజియం, లేజర్ షో వంటి అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న కాలంలో ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులందరూ గర్వంగా తలెత్తుకొని ఆత్మగౌరవంతో జీవించేలా (మిగతా 6లో)

రేపు గుడివాడలో చంద్రబాబు సభ

ఏర్పాట్లు పరిశీలించిన టిడిపి రాష్ట్ర నేతలు

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెల 18న గుడివాడ నియోజవర్గంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 'రా కదిలిరా' సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పత్తిపాటి పుల్లరావు, మాజీ ఎంపి మాగంటి బాబు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల్లాయిపాలేం సమీపంలోని అలంకృత ఫంక్షన్ హాల్ సమీపంలో టిడిపి ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బహిరంగ సభ ప్రాంగణాన్ని, ఏర్పాట్లను పిల్లి మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజున లక్షలాది

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మందితో గుడివాడ సభ చరిత్ర సృష్టిస్తుందన్నారు. టిడిపి కైవసం చేసుకునే మొదటి సీటు గుడివాడదేన్నారు. రాజకీయాలను అగౌరపరుస్తున్న గుట్కా నానీని ప్రజలందరూ ఛీ కొడుతున్నారన్నారు. కొడాలి నాని లాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడన్నారు. టిడిపి, (మిగతా 6లో)

చీరలు అందజేస్తున్న దృశ్యం

చీరలు పంపిణీ

ప్రజాశక్తి.- తిరువూరు : పూర్వ విద్యార్థుల ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏ.కొండూరు మండలం, కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 150 మంది వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. 11 మంది పూర్వ విద్యార్థులం కలిసి ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ స్థాపించి దాని ద్వారా పేద ప్రజలకు సేవ చేయాలనే ఒక మంచి ఆలోచనతో తాము విద్య బుద్ధులు నేర్చుకున్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో పేదలకు చీరలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సొసైటీ అధ్యక్షులు గద్దల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తిరువూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ చిలపరపు వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం సభ్యులు కొప్పూరి సుబ్బారావు, గంట రత్నరాజు, కొత్తపల్లి లక్ష్మి, గుంటకల మాణిక్యం పాల్గొన్నారు.

మురికి కూపంలా శ్మశాన వాటిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పల్లగిరి కొండ కింద ఉన్న క్రైస్తవ శ్మశాన వాటికకు వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాలి. శ్మశాన వాటిక లోపలికి వెళ్లే దారిలోనే నందిగామలో ఇంటింటికి తిరిగి సేకరించిన చెత్తను అక్కడ పడవేయడంతో లోపలికి వెళ్ళలేని దుస్థితి. పాలకుల అశ్రద్ధ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

అయ్యప్పను దర్శించుకున్న కోగంటి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం పరిధి వన్‌టౌన్‌లో గల పాత శివాలయానికి ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యన్నారాయణ (సత్యం) సంక్రాంతి పర్వదినం సందర్భంగా విచ్చేశారు. శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయం (పాత శివాలయం)లో వున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, పెదబాబు, మిరియాల రామకష్ణ దర్శించుకుని పూజాధికాలు నిర్వహించారు.

36వ రోజుకు అంగన్వాడీల సమ్మె

పలుచోట్ల ముగ్గులతో నిరసన
పెరుగుతున్న మద్దతు

ప్రజాశక్తి-విజయవాడ : అంగన్‌వాడీల సమ్మె మంగళవారానికి 36వ రోజుకు చేరింది. సంక్రాంతి, కనుమ రోజుల్లో కూడా అంగన్‌వాడీలు మొక్కవోని దీక్షతో సమ్మె చేశారు. విజయవాడ సిటీతో పాటు రూరల్ ఏరియా నుంచి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు విచ్చేసి, ధర్నాచౌక్‌లో ఆందోళన నిర్వహించారు. సమ్మె శిబిరంలోనే అంగన్‌వాడీలు పండుగ జరుపుకున్నారు. సమ్మెకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు అన్యాయం చేస్తుందన్నారు. ఉధృతం అవుతున్న అంగన్‌వాడీల ఉద్యమానికి ఆయా రాజకీయపక్షాలు, కార్మిక, ప్రజాసంఘాల నుంచి సంపూర్ణ మద్దతులభిస్తుందని అన్నారు. బుధవారం నుంచి దీక్షలకు దిగుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలగ చేసుకొని చర్చలు జరిపి సత్వరమే పరిష్కారం చూపకపోతే రానున్న కాలంలో ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు ఎంవి సుధాకర్, కె దుర్గారావు, యూనియన్ నేతలు టి.గజలక్ష్మి, జయనీ రత్నకుమారి, యల్లారాణి తదితరులు పాల్గొన్నారు. 30వ డివిజన్ కెఎల్ రావు కాలనీ, బుడమేరు మధ్యకట్ట ప్రాంతంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం జరిగింది. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్ కుమార్, సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు స్థానికుల నుంచి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 36 రోజుల నుంచి సమ్మె చేస్తూ, సంక్రాంతి పండగ రోజుల్లో కూడా అంగన్‌వాడీ మహిళలు వారి వారి కుటుంబాలకు దూరంగా సమ్మె శిభిరంలోనే ఉండిపోక తప్పలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 30వ డివిజన్ సిఐటియు బాధ్యులు వెంకటేశ్వరరావు, టీచర్స్ భారతి, రమణమ్మ సంతకాలు చేస్తూ సంఘీభావం తెలిపారు. **జగ్గయ్యపేట:** అంగన్వాడీల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద 36వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.రాము, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అజిత్ సింగ్ నగర్ :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో వాకర్స్‌తో సిఐటియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ సిఐటియు అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు పౌర సంక్షేమ సంఘాల సెంట్రల్ సిటీ కన్వీనర్ భూపతి రమణారావు కెవిపిఎస్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. 63 64 డివిజన్లో రాజీవ్ నగర్ కండ్రిక ప్రాంతాలలో అంగన్వాడి కార్యకర్తలు ప్రజా సంఘ నాయకులు కోటి సంతకల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంతకాలు చేయించి అంగన్వాడీలకు మద్దతు తెలపాలని కోరారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేయల అని చూస్తుందని వారి యొక్క న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం గ్యాస్ రేట్లు కరెంటు బిల్లు నిత్యవసర వస్తువులు ధరలు పెంచవచ్చు కానీ అంగన్వాడీలకు జీతాలు పెంచడానికి డబ్బులు ఉండి కూడా జీతాలు తర్వాత పెంచుక పోవటం దారుణం అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీదేవి ఎన్టీఆర్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు సిఐటియు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకురాలు గజలక్ష్మి మాట్లాడుతూ జగనన్నకు చెప్పుదాం కార్యక్రమం ప్రజలలోకి తీసుకుపోతూ ఇంటింటికి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. సెంట్రల్ సిటీ పౌర సంఘాల నాయకులు బి.రమణ రావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ నిమ్మల కంటి ప్రసాద్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **మైలవరం :** పాత పోలీస్ స్టేషన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శిలు సిహెచ్.సుధాకర్, కె.బాలకష్ణ, ఎం.మహేష్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్పకుమారి, విజయ లక్ష్మి, మాణిక్యం, రబ్బాని, మైలవరం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు, అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు. **తిరువూరు :** తహాశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం అయ్యే అంతవరకు పోరాడుతామంటూ ముగ్గులు వేసి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి, జెట్టి వెంకటేశ్వరరావు, పి.పద్మ, శ్రీలక్ష్మి, ఉష, నాగమణి తదిత రులు పాల్గొన్నారు. **నందిగామ :** ధర్నా శిబిరం వద్ద పాలు పొంగళ్ళు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గజలక్ష్మి, ఎన్‌సిహెచ్.సుప్రజ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా మీద నిర్బంధం ప్రయోగిస్తున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం , కర్రి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. చందర్లపాడు మండల కేంద్రంలో జగనన్నకి చెబుదాం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హుస్సేన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పాల్గొన్నారు.

విజయవాడలో

జగ్గయ్యపేట

సింగ్‌నగర్

నందిగామ

మైలవరం

సిఎంను సైకో అనడం హేయం: ఎంఎల్‌సి

ప్రజాశక్తి - నందిగామ : ముఖ్యమంత్రిని సైకో సిఎం, ఎమ్మెల్యే -ఎమ్మెల్సీలను వసూల్ బ్రదర్స్, సీఎం సతీమణి భారతిని వ్యక్తిగతంగా, అవమానకరంగా మాట్లాడిన జాతీయ నాయకు రాలు తంగిరాల సౌమ్య కాదా అని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ విమర్శిం చారు. మంగళవారం నందిగామ వైసిపి కార్యాలయంలో విలే కరుల సమావేశంలో టిడిపి నాయకులు చేస్తున్న ఆందోళన ఖండిం చారు. నందిగామలో వైసీపీ నాయకులు మీమ్స్ ప్రదర్శించారని, కేసు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయటం.. వైసీపీ నాయకుడు దుబాయ్ కరీముల్లా ఇంటి మీద దాడికి ప్రయత్నించటం అత్యంత హేయనీయం అన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

నంది నాటకోత్సవాల్లో బహుమతి పొందిన
వెంకటేష్‌కు సన్మానం

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు గ్రామంలో జరిగిన అభివృద్ధిపై మండలం జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు సచివాలయంలో సమావేశం నిర్వహించారు. జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలపైన కూడా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యుడు అరికట్ల వెంకటేష్ నాటక రంగంలో, సినీ రంగంలో 25 సంవత్సరాలుగా కృషి చేస్తున్న సందర్భంగా కార్యక్రమంలో అతనికి ట్రస్టు సభ్యులు గ్రామ పెద్దలు భారీ ఎత్తున సన్మానించారు. ఈ సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ తను ఎన్నో ఒడిదుడుకుల్లో ముందుకు సాగుతూ తన సినీ జీవితాన్ని 25 సంవత్సరాలు ముందుకు నెట్టుకు వచ్చానన్నారు. ఈ సంవత్సరం జరిగిన నంది నాటకోత్సవాల్లో కలనేత నాటకానికి తృతీయ బహుమతి సాధించానని, ఎన్నో పరిషత్ నాటకాల్లో ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించినట్లు వివరించారు. జుజ్జూరు సీనియర్ ఎం వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖమ్మం. విజయనిర్మల జిల్లేపల్లి స్వామి మేడికొండూరు రవికుమార్ మేడికొండూరు నందకుమార్ పసుపులేటి సాయిబాబు పోసాని శ్రీనివాసరావు మేడికొండూరు కష్ణప్రియ ఎం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
బుధవారం 17 జనవరి 2024

కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పండగ నాడు మామ్మల్ని రోడ్లపై కూర్చో బెట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి హెచ్చరించారు. అంగన్వాడి కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని ,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కష్ణా కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 36 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి మాట్లా డుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు వాటిని అమలు చేయాలని శాంతియుతంగా సమ్మె చేస్తుంటే వాటిని పరిష్క రించకుండా అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ సమ్మెకు సంఘీ భావం తెలిపారు. ఈ సమ్మె లో సెక్టార్ అధ్యక్ష ,కార్యద ర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి,సభ్యులు కే కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడులో 36వ రోజు కూడా అంగన్‌వాడీలు సమ్మె కొనసా గించారు. కనుమ పండుగ సందర్భంగా హరిదాసుకి సమస్యలు విన్నవించుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ, మేరాబి పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ** : కనుమ పండుగ రోజునా అంగన్వాడీలు తమ సమ్మెను కొనసాగించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చౌటపల్లి రవి,మాదాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కరీముల్లా సంఘీభావం తెలిపారు.

గారెలు పాయసం వంటకాలతో నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా దీక్షా శిబిరం వద్ద గారెలు పాయసం వంటకాలు చేపట్టారు. మంగళవారం నాటికి అంగన్వాడీలు చేపడుతున్న నిరసన 36వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గారెలు పాయసం వంటకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగన్వాడి వర్కర్స్ నాయకులు నగీన, శిరీష, నాగమణి, వాణి, గీత, ఆదిలక్ష్మి, ఐద్వా పట్టణ కార్యదర్శి బి రజిని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరంలోని అంగన్వాడీలు బుధవారం ఆందోళన శిబిరం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి, సిఐటి యునాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : మండలంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు బంటుమిల్లి బస్టాండు ఎదురుగా ఆవరణలో క్రికెట్ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోపి లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు చొప్ప బాజీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

గుడివాడలో...

బంటుమిల్లిలో..

మొవ్వలో...

కంకిపాడులో...

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్త మాజేరు గ్రామానికి చెందిన సిపిఎం సభ్యుడు తమ్ము చందర్రావు(60) సోమవారం రాత్రి హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కలరు. చల్లపల్లి జమిందార్ మిగులు భూముల పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఆయన మూడు దశాబ్దాలుగా సిపిఎం సభ్యుడుగా ఉండి ప్రజాసేవలో పాల్గొనేవారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి సహకరించారు. చల్లపల్లి జమిందార్ మిగుల భూముల పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. గ్రామంలోని పేద ప్రజల నివేశ స్థలాల కోసం పోరాటం చేశారు. నిత్యం గ్రామ అభివద్ధి కోసం ఆలోచన చేసేవారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం, గహ నిర్మాణాలు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పాటుపడ్డారు. గ్రామంలో సామరస్య వాతావరణం నెలకొల్పటానికి, రోడ్ల నిర్మాణానికి విశేష కషి చేశారు. చంద్ర రావు మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించిందని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం నాయకులు శీలం నారాయణరావు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా,వేముల నాగేశ్వరావు, యార్లగడ్డ సోమయ్య, చెక్క సుబ్బారావు తదితరులు అన్నారు. ఆయన మతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు

ద్విచక్రవాహనాల చోరీతో బెంబేలు

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి పరిసర గ్రామాల్లో వరుస బైక్ చోరీలతో ద్విచక్ర వాహనాల యజమానులు బెంబేలెత్తిపోతున్నారు. ఇటీవల చల్లపల్లి కోమలా సినిమా హాలులో రద్దీ అధికంగా ఉండటంతో కొందరు ప్రేక్షకులు తమ ద్విచక్ర వాహనాలు థియేటర్ బయట పార్క్ చేశారు. వాటిలో మూడు బైకులు చోరీకి గురయ్యాయి. గత నెలలో చల్లపల్లి ఎస్టీ కాలనీలో రెండు బుల్లెట్ బళ్ళు చోరీ జరిగింది. పది రోజుల క్రితం మరొక కొత్త బుల్లెట్ బైక్ చోరీ జరిగింది. పోలీసులు ఇప్పటికే ఆయా ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దొంగలను పట్టుకునే పనిలో ఉన్నారు. దొంగలు వచ్చిన ప్రతిసారీ కనీసం రెండు నుంచి మూడు ద్విచక్ర వాహనాలు పట్టుకొని పోతున్న నేపథ్యంలో ఇప్పటికైనా పోలీసులు తక్షణమే కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

వృద్ధాశ్రమంలో రొట్టెలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా చల్లపల్లిలోని ఆదరణ అనాథ వద్ధాశ్రమంలోని వద్ధులకు స్వీట్స్, పండ్లు,రొట్టెలను ఏపీ సెక్రటేరియట్ న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు మంగళవారం పంపిణీ చేశారు ఈ కార్యక్ర మంలో ఆశ్రమ నిర్వాహకులు జంజనం రామమోహనారావు,సీనియర్ జర్నలిస్ట్ చిన్నం కొటేశ్వరరావు, వెలగపల్లి అభిషేక్,మాతంగి అనూప్,మాతంగి శ్రీనివాసరావు, దోనే ప్రేమ్ కుమార్, సంగీతరావు, పూలే అభిమాన సంఘు నాయకులు అడ్డాడ ప్రసాద్,ఉప్పల సాంబశివరావు, సమత చైతన్య వేదిక కన్వీనర్ దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆందోళన

ప్రజాశక్తి - నందిగామ : సంక్రాంతి పండుగ రోజు టిడిపి నాయకులు నందిగామ పోలీసు స్టేషను వద్ద హై డ్రామా చేశారు. నందిగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంగిరాల సౌమ్యపై మీమ్స్ వీడియోలు చేసి బహిరంగ సభలో ప్రదర్శించి, వాటిని సామాజిక మాధ్యమాలలో పోస్టింగ్ పెడుతున్న షేక్ కరిముల్లా అలియాస్ దుబాయ్ కరిముల్లాపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆందోళనకు దిగారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ఉద్రిక్త వాతావరణం నెలకొల్పారు. కరిముల్లాపై ఫిర్యాదు చేసి 4 రోజులు కావస్తున్న కేసు నమోదు చేయకపోవడాన్ని ఖండించారు. పోలీసులకు, టిడిపి నాయకులకు వాగ్వాదం జరిగింది. కరిముల్లాపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎసిపికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన సౌమ్యను, టిడిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్టేషన్ ఎదుటే బైటాయించారు. కరిముల్లాను అరెస్టు చేస్తేనే గాని కదిలేది లేదంటూ ఆందోళన కొనసాగించారు.

ఝాన్సీలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక విజయలక్ష్మి మెడికల్స్ యజమాని ఉడత్తు వేంకటేశ్వరావు తల్లి ఝాన్సీ లక్ష్మి(78) మంగళవారం ఉదయం 8 గంటలకు ఆమె స్వగహంలో పరమ పదించారు. ఆమె భౌతిక కాయాన్ని సర్పంచ్ కష్ణ కుమారి, మాజీ సర్పంచ్ సజ్జా వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు సజ్జా చలపతిరావు ,ప్రముఖ వైద్యులు డిఆర్ కె ప్రసాద్, డాక్టర్ పద్మావతి, సిపిఎం మండల కార్యదర్శి యాద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ఆర్యవైశ్య ప్రముఖులు, శివరావు, హరి గోపాల్, సతీష్, విశ్రాంంత ఎండిఒ ప్రసాద్, లాబ్ రవి,పరమేశ్వరావు, కస్తూరి ప్రసాద్,తోట సుధాకర్ సందర్శించి నివాళులర్పించారు.

టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రమానికి చెందిన వైకాపా నేతులు గాదిరెడ్డి చిరంజీవిరెడ్డి, గాదిరెడ్డిచినబాబులు వారి అనుచరులతో మంగళవారం టిడిపిలో చేరారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము వైకాపా నేతలకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతులు మలిరెడ్డి ప్రభాకరరెడ్డి, కాటూరి యేసుపాదం, గోపాలస్వామి, మార్క్‌రాజు, రవిబాబు, రంగబాబు, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కండువ కప్పి అహ్వానిస్తున్న వెనిగండ్ల రాము

బాలశౌరి రాకతో జనసేనకు బలం : బండి

బాలశౌరిని సత్కరిస్తున్న బండి రామకృష్ణ

బాలశౌరిని సత్కరిస్తున్న జన సైనికులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా మంగళవారం గుంటూరులోని ఆయన నివాసంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ, వారి తనయుడు విజయ్‌తో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు. మచిలీపట్నం అభివద్ధిపై ఇరువురు నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ సౌమ్యుడు స్నేహశీలి బాలశౌరి రాకతో జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మచిలీపట్నం అభివద్ధి మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : మచిలీపట్టణం ఎంపీ, వైసీపీ ముఖ్య నాయకులు వల్లభనేని బాలశౌరి చేరికతో జనసేన పార్టీకి బలం చేకూరుతుందని జనసేన చల్లపల్లి పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో వీరబాబు మాట్లాడుతూ చల్లపల్లి, మోపిదేవి మండలాల జనసేన సైనికులు గుంటూరు వెళ్లి ఎంపి బాలశౌరిని కలిసి సత్కరించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివద్ధి, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించటం ధ్యేయంగా టీడీపీ, జనసేన ఎన్నికలకు సిద్ధమైన నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చల్లపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జితేంద్ర, మోపిదేవి మండల కార్యదర్శి ప్రసాద్, సూదాని నందగోపాల్ పాల్గొన్నారు.

ఆటపాటలతో సంక్రాంతి సంబరాలు

న్యూ జనరేషన్ రైతులను సన్మానిస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దుర్గారావు తదితరులు

రైతులకు సన్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మతసామరస్యానికి ప్రతీకగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్, ముస్లిం సంక్షేమ సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుపుకొని రైతులను సన్మానించుకోవటం అభినందనీయమని కృష్ణలంక సిఐ కె. దుర్గారావు అన్నారు. విజయవాడ పూలబావి వీధిలో గల న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో సభ్యుల నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్లు ఉమ్మడి చంటి, అప్పాజీ హాజరయ్యారు. అనంతరం లబ్బీపేట నందు ముస్లిం సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథి కష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.దుర్గారావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు సంక్రాంతి పండుగను అత్యంత ప్రాధాన్యత నిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ రెహనా నాహిద్, ముస్లిం సంక్షేమ సమితి అధ్యక్షుడు ముక్తార్ అలీ, న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మీర్ హుస్సేన్, విజయవాడ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతయ్యకు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బోయి సత్యబాబు తదితరులు

తిరుపతయ్య సేవలు నిరుపమానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మున్సిపల్ వర్కర్ సీనియర్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కార్మిక నాయుకులు తిరుపతయ్య సేవలు నిరుపమానమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షులు, 50వ డివిజన్ సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. కామ్రేడ్ తిరుపతయ్య ఎనిమిదో వర్ధంతి కార్యక్రమం ఈ నెల 15వ తేదీ ఆదివారం వన్‌టౌన్ మల్లికార్జునపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య చిత్రపటానికి బోయి సత్యబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. కార్మికులను పర్మినెంట్ చేయించిన ఉద్యమ నిర్మాత కామ్రేడ్ తిరుపతయ్య అని కొనియాడారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికుల విధానాల వల్ల శ్రమదోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ సీనియర్ నాయకులు సదరబోయిన సుబ్బారావు. వి సాంబశివరావు. మల్లేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలకు గాలిపటాలు పంపిణీ చేశారు.

స్థానికులకే ప్రాధాన్యతివ్వాలి



ప్రజాశక్తి - మైలవరం : ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్థానిక అభ్యర్థులకు ప్రతి పార్టీ ప్రాధాన్యత ఇవ్వాలని మైలవరం మాజీ ఎమ్మెల్యే జేష్ఠ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలు, నాయకులు కూడా స్థానికులకే సీట్లు ఇచ్చే విషయంలో ఒకే నినాదంతో అందరూ ముందుకు రావాలని కోరారు. మూడు దపాలుగా స్థానికేతరులు మైలవరంలో ఎన్నికవుతున్న కారణంగా అభివద్ధి కుంటుపడిందని, అవినీతి అక్రమాలకు అవకాశం ఏర్పడిందన్నారు. ప్రధాన పార్టీల అధినేతలు నీతి నిజాయితీకి కట్టుబడి పని చేసే స్థానికులకే అన్నిపార్టీలుఅసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు.

ప్రజాశక్తి అజిత్ సింగ్ నగర్ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాయకాపురం డివిజన్ శాంతినగర్ సింగ్ నగర్ వాంబే కాలనీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్రకార్యవర్గ కార్యదర్శి సిహెచ్.బాబూరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలందరూ సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంక్రాంతి సందర్భంగా శాంతి నగర్‌లో వాంబే కాలనీలో ముగ్గుల పోటీలు కుర్చీ ఆటలు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.దుర్గారావు ఐద్వా రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీదేవి కెవిపిఎస్ నాయకులు చింతల శ్రీనివాసరావు జి.అరుణ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎస్‌కె.నజీముద్దీన్ ఐద్వా సెంట్రల్ సిటీ నాయకురాలు ఝాన్సీ కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు ఆండ్రా మాలాద్రి సెంట్రల్ సిటీ మహిళా నాయకురాలు కనకదుర్గ ఐద్వాడివిజన్ కార్యదర్శి రత్నకుమారి సిఐటియు సెంట్రల్ సిటీ నాయకురాలు దుర్గ కెవిపిఎస్ నాయకురాలు అరుణ డివిజన్ నాయకులు ఎస్‌కె పేరు ఐద్వా నాయకురాలు సిహెచ్.అరుణ సిఐటియు కెవిపిస్ డివైఎఫ్ఐ ప్రజాసంఘ నాయకులు పాల్గొన్నారు.**వన్‌టౌన్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 45వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి రాంబాబు ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. చిన్నపిల్లలకు కూడా ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా రూ.4 వేల విలువచేసే గ్రైండర్, రెండో బహుమతిగా రూ.3,500 విలువచేసే రైస్ కుక్కర్, మూడో బహుమతిగా వాటర్ ఫిల్టర్ అందజేశారు. చిన్నపిల్లలకు ఆటల పోటీలో గెలుపొందిన వారికి హాట్ బాక్సులు, జూసర్లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ముత్తంశెట్టి దుర్గా కిషోర్, ప్రధాన కార్యదర్శులు రెడ్డి మోహన్, సంయుక్త కార్యదర్శి నాగరాజు, వినయ్, తేజు, ఇతర డివిజన్ల జనసేన అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రాము గుప్తా, నగర కమిటీ నాయకులు స్టాలిన్ శంకర్, శనివారపు శివ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో పోలీస్ అండ్ మీడియా మిత్రులకు ఆసక్తికరమైన క్రికెట్ మ్యాచ్ మంగళవారం జరిగింది. ఈ మ్యాచ్‌లో పోలీసు టీం ఘన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మీడియా మిత్రులు టీం నిర్ణీత 12 ఓవర్లలో 67 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో భాగంగా బ్యాటింగ్‌కు వచ్చిన పోలీస్ టీం 9.1 ఓవర్లలో ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సంక్రాతి సంబరాల్లో, భోగి రోజు జరిగిన మ్యాచ్‌లో మీడియా మిత్రుల టీమ్ విజయాన్ని అందుకోగా సంక్రాంతి రోజు జరిగిన మ్యాచ్‌లో పోలీసు టీం ఘనవిజయం సాధించింది.**వత్సవాయి :** మండలంలోని పోలంపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, కబడ్డీ, షటిల్ నిర్వహించారు. సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి రైతు సంఘం నాయకులు, సిఐటియు నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షటిల్ విజేతలకు ఫణేంద్ర టీంకు తమ్మినేని వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు తమ్మినేని రాంబాబు, తమ్మినేని రమేష్ సహాయంతో అందజేశారు. కబడ్డీ టీంలో ఫస్ట్ ప్రైస్ ధనుష్ టీం కు 5,016లు మండపూడి చంద్రశేఖర్ సహాయంతో, సెకండ్ ప్రైజ్ గ్యాంగ్‌స్టన్ రూ.3116లు కంచర్ల కొండయ్య సహాయంతో అందజేశారు. ముగ్గుల పోటీలకు ఖమ్మంపాటి సత్యం జ్ఞాపకార్థం ఖమ్మంపాటి హనుమంతరావు సహాయంతో బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న వారికి 50 మందికి పైగా కన్సొలేషన్ బహుమతులు మండపూడి చంద్రశేఖర్ ప్రదానం చేశారు. **నందిగామ :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం నందిగామ 18వ వార్డు, డివిఆర్ కాలనీలో ప్రజాశక్తి, మహిళా సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. డివిఆర్ కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీనియర్ తాపీ మేస్త్రి ఆకుల వెర్రియ్య జ్ఞాపకార్థం, దాతల సహకారంతో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి మండూరి శ్రీనివాసరావు, ప్రజాశక్తి నందిగామ విలేకరి ఆకుల వెంకటనారాయణ, సిఐటియు నాయకులు కర్రీ వెంకటేశ్వరావు, డివిఆర్ కాలనీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, రోశయ్య తదితరుల చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. **జగ్గయ్యపేట:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని షేర్ మహమ్మద్ పేటలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాస్, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి సంయుక్తా ఆధ్వర్యంలో 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో గ్రామస్థాయిలో గత 11 రోజులుగా నిర్వహించిన పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం రాత్రి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, కోటా కష్ణ, కాకనబోయిన లింగారావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో భాగంగా సోమవారం ముగ్గులు, రన్నింగ్, సైకిల్ స్లో, మోకులాగుట, మ్యూజికల్ చైర్స్, చిన్నపిల్లలకు రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలు గ్రామంలోని సైదా రెడ్డి బజార్ లో నిర్వహించిన ఈ పోటీలలో 150 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల్లో మొదటి, రెండవ, మూడవ బహుమతులతోపాటు ముగ్గులు వేసిన ప్రతి ఒక్క మహిళకు కన్సిలేషన్ బహుమతులు అందజేశారు. ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, ప్రవళిక, జానకమ్మ, వి మాధవి, వి వివేక, వి వినీల లు ముగ్గులను తిలకించారు. **సింగ్‌నగర్ :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 58వ డివిజన్ సింగ్‌నగర్ కష్ణ హోటల్ సెంటర్లో సంక్రాంతి క్రీడా పోటీలు కోలాహలంలో జరిగాయి. మహిళలు యువత చిన్నారులు అనేక పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సభ్యులు సిహెచ్.బాబురావు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ లాయర్ దివ్య బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సరికొత్త వెలుగులు తీసుకురావాలని ప్రతి కుటుంబానికి సంతోషాలను నింపాలని కోరారు. అనంతరం మహిళలకు, యువతకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **భవానీపురం :** సిపిఐ 48వ డివిజన్ సహాయ కార్యదర్శి బెవర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పాల్గొన్నారు. లింగిపల్లి అప్పారావు, ఈది రాజారావు, భోగవల్లి శ్రీధర్, టు టౌన్ యస్ఐ, ఆహ్వానితుల చేతుల మీదుగా ముగ్గుల పోటీల విజేతలకు ప్రథమ, తతీయ, చతుర్ధ, పంచమ, కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. **తిరువూరు :** రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు మామిడి తోటలలో కోడిపందాలు, పేకాట ఇతర జూదాల్లో మునిగి తేలుతూ కష్టజీవుల జేబులు ఖాళీ చేస్తున్నారని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి ఆరోపించారు. కానీ వాటికి దూరంగా ఉంటూ సంక్రాంతి పండగ అంటే అలా కాదు ఇలా ఉండాలని ప్రజలందరినీ ఒక చోటకు తీసుకొచ్చి ఆటపాటల్లో సరదాగా గడిపేలా సిపిఎం తిరువూరు సుందరయ్య కాలనీ శాఖ కషి చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులు, పిల్లలకు, పెద్దలకు లెమన్ స్పూన్, స్కిపింగ్, సైకిల్ స్లో, మహిళలకు కబడ్డీ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. ముగ్గులకు న్యాయ నిర్ణేతలగా టీచర్స్ భరత కుమారి, సంధ్యారాణి వ్యహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, సిపిఎం నాయకులు మోటూరి చింతయ్య, కూరపాటి వెంకటరత్నం, చెరుకు సత్యనారాయణ, దమ్మాలపాటి శివరామకష్ణ, పఠాన్ మస్తాన్, షేక్ ఖదీర్, డివైఎఫ్ఐ సభ్యులు కూరపాటి రవి, షేక్ భాష, చెరుకు మోహన్ కష్ణ, ఎం.నాగేశ్వరరావు ఐద్వా నాయకులు పి.తులసి రాణి, ఎం.నాగమణి, ఎం .లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో బహుమతులందజేస్తున్న దృశ్యం

తిరువూరులో

వత్సవాయిలో

నందిగామలో క్రికెట్ ఆడిన పోలీసు, మీడియా మిత్రులు

జగ్గయ్యపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోటీలు

నందిగామలో ముగ్గుల పోటీలు

వన్‌టౌన్‌లో

బహుమతులను అందచేస్తున్న మహేష్, బొమ్ము లక్ష్మీ రాంబాబు

భారీగా కోడి పందేలు

- చేతులు మారిన కోట్ల రూపాయలు
- ఏరులై పారిన మద్యం

గన్నవరం మండలంలో కోడిపందేలు

ప్రజాశక్తి-గన్నవరం : సంక్రాంతి పేరుతో గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడరూరల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో భారీగా కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించారు. కోట్ల రూపాయలు చేతులు మారాయి. పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడలేదు. ముఖ్యంగా అంపాపురంలో జూదగాళ్లు.. పందాల రాయుళ్లు మూడురోజుల పాటు జోరుగా కోడి పందాలు, పెద్ద ఎత్తున పేకాట, కోత ముక్క పెద్దబజార్ వంటి జూదాలు నిర్వహించారు. వేల సంఖ్యలో జూదరులు పాల్గొని బెట్టింగ్లు కాసారు. కోడి పుంజులకు కత్తులు కట్టి పందేలు వేయడంతో నేల నెత్తురోడింది. సంక్రాతి పండుగ మూడు రోజుల్లో సుమారు రూ.100 కోట్లు చేతులు మారాయని జూదరులు తెలిపారు. కొందరు చెయ్యి తిరిగిన గోవా మోసగాళ్లు కోతముక్క పేరుతో అమాయకుల నుండి డబ్బులు కొట్టేశారని చెప్పారు. సొమ్ము పోగొట్టుకున్న వారంతా బాధగా ఇళ్లకు వెళ్లారు. జూదం నిర్వాహకులు జామకాయలు అమ్ముకునే వాడి నుంచి సోడాలు అమ్మేవాడు, బిర్యానీ, మద్యం అమ్మే వాళ్లతో పాటు పేకాట, కోడిపందేలు, గుండాట వంటి ఆటలు పెట్టి నందుకు రూ.5 వేల నుంచి రూ.5లక్షలు వరకు ఆట స్థాయిని బట్టి వేలం పెట్టి వసూలు చేశారని, ఆ సొమ్మే 10 కోట్లు దాకా జూదరులు బహిరంగంగా చెబుతున్నారు. కారుకు 200 రూపాయలు, బైకు రూ.50 వసూలు చేశారంటే దోపిడి ఏవిధంగా సాగిందో తెలుస్తోంది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పొగేసిన సొమ్ములో.. సహకరి ంచిన బాస్లకు తలాకాస్తా పంచారని చెబుతున్నారు. ఈసారి పేకాట కోసు నిర్వహకులు జేబులు నింపుకున్నారని జూదరులు చెప్పారు. పేకాట శిబిరంలో ఏర్పడిన వివాదం గొ డవకు దారి తీయడంతో జూదరులు గొడవలు పడ్డారు. నిర్వాహకులు వారిని బాదారు. అదేవిధంగా గన్నవరం, పురుషోత్తపట్నం, గోపవరపు గూడెం, గొల్లనపల్లి, సూరంపల్లి, చినావుటపల్లి, తెంపల్లి, మెట్లపల్లి, పెద అవుటపల్లి, నందమూరి ఏరియాల్లో కోడి పందాలు పేకాట జోదం పెద్ద ఎత్తున సాగిందని చెబుతున్నారు. గ్రామాల్లో లక్షల్లో చేతులు మారినట్లు చెప్పాలి. ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు పోలీస్ యంత్రాం గంపై బాగా పనిచేసింది. మూడు రోజులపాటు ఒక్క పోలీసు అధికారి కూడా జూదం వైపు వెళ్లకపోవడం గమనార్హం. అయితే ప్యాకేజీలు బాగా ముట్టాయని ఆరోపణలు ఉన్నాయి.

ఏరులై పారిన మద్యం : కోడి పందేల శిబిరాల వద్ద మద్యం పాయింట్లు ఏర్పాటు చేశారు. పందేలు, కోతముక్కల పాల్గొన వారి లో అధిక శాతం మంది మద్యం తాగి చిందులు వేశారు. వైన్ షాపుల నుండి భారీగా మద్యాన్ని తీసుకె ళ్లి బెల్టు పెట్టి మరీ విక్రయించారు. మూడు రోజుల్లో ఐదులక్ష రూపాయల నుండి రూ.10 లక్షల వరకు మద్యం విక్రయాలు చేసినట్లుగా చెబుతున్నారు. కోడి పెందేలు, పేకాటలో గెలుపొందిన వారంతా స్నే హితులతో కలిసి మందుకొట్టి హడావుడి చేశారు. బిరియాని పాయింట్లు కూడా పెట్టడంతో మందు బా బులకు అనుకూలంగా మారింది. పందేల శిబిరాలు ఈసారి షాపుల్లోని కొందరికి కలిసొచ్చినట్లయింది. అక్కడ బెల్టు షాపులు పెట్టి లక్షల్లో మద్యంవిక్రయాలు చేశారని చెబుతున్నారు.

వత్తాలేని పోలీసులు : జూదం, కోడిపందేలు పెద్ద ఎత్తున సాగినా పోలీసులు పత్తాలేరు. ప్రేక్ష క పాత్రవంచారనే వాదనుంది. రాజకీయ వత్తిడి వల్ల జూదం కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదని అంటున్నారు. రెండు రోజుల ముందు కోడి పందాలు పేకాట వద్దంటూ హడావుడి చేశారు. ముగ్గుల పోటీలు కూడా పెట్టారు. విచిత్రం ఏమంటే ఆ మూడు రోజులు పోలీసు అధికారుల ఫోను నంబర్లు పని చేయలేదు. దీంతో పోలీసులు ఇటువైపు రారనీ, జూదరులు భయపడకుండా ఆడుకోవాలని మైకులో చెప్పారు.

జోరుగా పందేలు

ప్రజాశక్తి-చల్లపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ ముసుగులో కృష్ణా నది తీర ప్రాంతంలో కోడిపందాలు జోరుగా నిర్వహించారు. కృష్ణా నది తీర ప్రాంతంలో మండల పరిధిలోని వెలివోలులో విజయవాడ అవనిగడ్డ కరకట్ట పక్కన మెట్ట భూములలో కోడి పందాలు జోరుగా నిర్వహించారు. ఈ పందాలలో కోటి రూపాయలు లావాదేవీలు జరిగినట్లు సమాచారం. పందెపురాయులకు అవసరమైన మౌలిక సదుపాయాలను నిర్వాహకులు ఏర్పాటు చేయటంతో గుంటూరు జిల్లాకు చెందిన పందెపు రాయుళ్లు సైతం ఈ జూద క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. కరకట్ట బారున కార్లు బార్లు తీరాయి. మద్యం విక్రయాలు జరిగాయి. కోత ముక్క జోరుగా సాగింది. పదివేల నుండి లక్ష రూపాయలు వరకు కోళ్లపై బెట్టింగులు కొనసాగాయి. బుధవారం కనుమ రోజు కోడిపందాలకు ప్రజలు పరుగులెత్తారు.

చల్లపల్లిలో నగదు లెక్కిస్తున్న పందెంరాయుడు

భారీస్థాయిలో జూదం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ పక్కన కోడి పందాలు, పేకాట భారీ స్థాయిలో జరిగాయి. ఆది, సోమ, మంగళవారం ఈ మూడు రోజులు నిర్వహించిన శిబిరంలో ఆంధ్ర రాష్ట్రం నుంచే కాక తెలంగాణ నుండి కూడా మహిళల సైతం ఈ శిబిరంలో పాల్గొని లక్షల రూపాయలు బెట్టింగ్లులు కట్టినట్లు సమాచారం. రోజుకి 1000 మంది పైగా కోడి పందాలు, పేకాట పోటీల్లో పాల్గొన్నారు. గుడివాడ మచిలీపట్నం రహదారి పక్కనే ఈ శిబిరం ఉండటం వల్ల ఎక్కువమంది పాల్గొన్నారు. అలాగే వేమవరం కొండలమ్మ గుడి సమీపంలో ఒక శిబిరం, అలాగే కూరాడ గ్రామంలో కూడా నిర్వహించారు.

గుడ్లవల్లేరు మండలంలో కోడిపందేలు

నేడు అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈనెల 17వ తేదీన బుధవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను సుందరంగా అలంకరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా సామాజిక సమతా సంకల్పం పేరుతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 17వ తేదీన జరిగే ఈ కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది సమన్వయంతో నిర్వహించా లన్నారు. ప్రజలు ముఖ్యంగా ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అలాగే జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర మండల స్థాయి అధికారులు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతులు

బహుమతులందజేస్తున్న నాయకులు

పెనమలూరు : యనమలకుదురులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఆటల పోటీలు స్థానిక వలింగేశ్వరనగర్ రాగిశెట్టి ఏరియా- 2లో బాలబాలికలకు ఘనంగా నిర్వహించారు. ఆటలు, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, బకెట్లో బాల్, పరుగు పందెం, కొండ కొట్టుట తదితర ఆటలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సభలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.హరిబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండగ తెలుగువారు పేద ధనికతేడా లేకుండాఎతో జరుపుకుంటారన్నారు. మహిళలకు, పిల్లలకు చక్కటి ఆటలు పోటీలు నిర్వహించి నిజమైన నిర్వహించారని కొనియాడారు. ప్రజానాట్యమండలి కష్ణ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, డివైఎఫ్ఐ యనమలకుదురు కార్యదర్శి క్రాంతి కుమార్, మహిళా సంఘం పెనమలూరు మండల షేక్ వలీమా, మహిళా సంఘం జిల్లా నాయకులు జయలక్ష్మి, అవాజ్ నాయకుడు ఎస్ కే బాబు, మహాత్మా గాంధీ కాలనీవాసుల కమిటీ అధ్యక్షుడు, కోసూరు నరేష్, ఎస్.కె సాయిబాబా, డివైఎఫ్ఐ స్థానిక కార్యకర్తలు నాని, కరీం, ప్రజానాట్యమండలి రాజేష్ లక్కీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశకి- మచిలీపట్నం రూరల్ : సంక్రాంతిని పురస్కరించుకొని మచిలీపట్నం మండలంలోని పోలాటి తిప్ప,పల్లె తుమ్మలపాలెం గ్రామాల్లో అగ్నికుల క్షత్రియులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ 30 వేలు అందించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ సంక్రాంతి శోభ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని సంస్కృతి సాంప్రదాయాలు సంక్రాంతి పండుగలో ప్రతిబింబిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు,వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, కర్రిమహేశ్, సుదర్శన్, చంటి, మత్స్యకార నాయకులు మోకా రవి విశ్వనాథపల్లి సిద్ధు, సున్నపూడి నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బండి రామకృష్ణ

వాహనం ఢీకొని పారిశుధ్య కార్మికుడు మృతి

- బాధిత కుటుంబానికి రూ.7 లక్షలు, ఇల్లు, ఉద్యోగం
- కార్మికుల ప్రాణాలు తీస్తున్న అధికారుల నిబంధనలు

ప్రజాశక్తి-విజయవాడ

గుర్తు తెలియని వాహనం ఢీకొని పారిశుధ్య కార్మికుడు సోమవారం ఉదయం 5.30 గంటలకు మృతిచెందాడు. స్థానిక వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన కాటూరి బాలయ్య (55) కృష్ణలంక 21వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. పనిలో భాగంగా సంక్రాంతి రోజున తన ఇంటి నుంచి వస్తున్న క్రమంలో స్థానిక కృష్ణలంక సత్యం హోటల్ సెంటర్ ప్రధాన రహదారిని దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, 21, 22 డివిజన్లలోని తోటి కార్మికులు, రెండు డివిజన్ల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అందజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు టి ప్రవీణ్, టి తిరుపతమ్మ, గార్లపాటి లక్ష్మీ ఇతర నాయకులు కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఎసిజి) శకుంతల, ప్రజారోగ్య విభాగం అధికారులను నాయకులు కోరారు. విధుల్లోకి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.7 లక్షలు పరిహారంతో పాటు ఇల్లు, ఉద్యోగం ఇచ్చే విధంగా అధికారులు హామీనిచ్చినట్లు నాయకులు తెలిపారు. ఘటనకు కారణమైన వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.

కార్మికుల ప్రాణాలు తీస్తున్న అధికారుల నిబంధనలు

వివిఎంసి అధికారుల నిబంధనలు కార్మికుల ప్రాణాలు తీస్తున్నాయని యూనియన్ నేతలు విమర్శిస్తున్నారు. పారిశుధ్య కార్మికులు పనిలోకి ఉదయం తెల్లవారుజామున 5.30 గంటల్లోపు మస్టర్ పాయింట్ వద్దకు వచ్చి ఉండాలి. దూర ప్రాంతాల నుంచి పనిలోకి రావాలన్నా... తెల్లవారుజామున మంచు, చీకటి కారణంగా రహదారులపై వాహనాలు ఢీకొని తరుచూ కార్మికులకు దెబ్బలు తగలడం, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కార్మికులు పనిలోకి రావడానికి కనీసం 15 నిమిషాలు గ్రేస్ పిరిడ్ సమయం ఇవ్వాలని నాయకులు చాలా కాలం నుంచి అధికారులను కోరుతున్నారు. కానీ అధికారులు ఒప్పుకోకపోవడంతో కార్మికులు తెల్లవారుజామునే పనిలోకి రాక తప్పడం లేదు. ఈ క్రమంలోనే సంక్రాంతి నాడు తెల్లవారుజామున 5.30 గంటలకు పనిలోకి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదంలో కార్మికుడు బాలయ్య మృతిచెందడం గమనార్హం.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-విజయవాడ: సంక్రాంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాణిగారితోటలో నిర్వహించిన వివిధ క్రీడలకు బహుమతి ప్రదానం జరిగింది. రాణిగారితోట 17,18 డివిజన్లలోని గుంటూరు బాపయ్య సెంటర్, తమ్మిన పోతురాజు వీధుల్లో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు జరిగాయి. చెస్, వ్యాసరచన, మెమరిటెస్ట్, చిత్రలేఖనం, చదరంగం, ముగ్గుల పోటీలు తదితర క్రీడల్లోని విజేతలకు ఆయా ప్రజాసంఘాల నేతలు బహుమతులను అందజేశారు. పౌరసంక్షేమ సంఘం జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, సిఐటియు తూర్పు సిటీ ఉపాధ్యక్షులు తమ్మినేని చంద్రశేఖర్ తదితర నాయకులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ...సాంప్రదాయ క్రీడలను చిన్నారులు, యువతీ యువకులను ప్రోత్సహించడానికి ప్రజాసంఘాలు ప్రతి ఏటా వివిధ ఆటలు పోటీలు నిర్వహించి, విజేతలకు క్రమం తప్పకుండా బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆటల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజాసంఘాల నాయకులు వై కృష్ణ, ఎ కోటిరెడ్డి, చిన్నారులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి పోటీ : కామినేని

ప్రజాశక్తి-తెనాలి: రాష్ట్ర ప్రయోజనాలు, పిల్లల భవిష్యత్ కోసం మార్పు అనివార్యమని అది సమిష్టి సహకారంతోనే సాధ్యమని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావ్ నివాసానికి విచ్చేసిన ఆయన జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఆశించిన దానికి ప్రస్తుతం రాష్ట్రంలో పాలనకు ఏమాత్రం పొంతనలేదన్నారు. వచ్చే ఎన్నికల్లోనైనా మార్పు అనివార్యమన్నారు.

అంబేద్కర్ స్మృతివనం భవిష్యత్తు తరాలకు ప్రేరణ

ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల అతిపెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం చారిత్రక ఘట్టమని, ఈ విగ్రహం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని ఏపీ ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. మంగళవారం పామర్రులో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 19వ తేదీన అమరావతి స్మృతివనం విజయవాడలో జరిగే విగ్రహావిష్కరణకు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్‌ను గౌరవించుకోవడం అంటే యావత్ జాతిని గౌరవించడం అని సామాన్యుల నైతిక అభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అన్న అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగన్‌కు అంబేద్కర్ వాదులు అండగా నిలవాలన్నారు.

ట్రిపుల్ ఐటి విద్యార్థులకు పురస్కారాలు

ప్రజాశక్తి-తెనాలి : వివిధ ప్రాంతాల్లో ట్రిపుల్ ఐటి చదువుతున్న విద్యార్థులు ఈదర విజయలక్ష్మి స్మారక నగదు పురస్కారాలు అందుకున్నారు. పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ నివాసంలో గుడివాడకు చెందిన ఈదర విజయ లక్ష్మి స్మారక సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిం చిన కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు జి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. 2023 మార్చిలో పదోతరగతిలో ఉత్తమ మార్కులతో ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన పి.రాజ్యలక్ష్మి (నూజివీడు), ఎం.తేజస్వి, ఎస్ హాసిని(ఒంగోలు), కె.జయశౌరి (నూజివీడు), టి.జనార్ధన్ (ఇడుపులపాయ), మరో ఇరువురికి రూ.2వేల నగదును అందించి, షీల్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ గుత్తా వెంకటరత్నం, వేజళ్ళ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థిని ఈదర విజయలక్ష్మి ఆకస్మిక మరణంతో ఆమె పేరిట ట్రస్టును ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వేమూరి శేషగిరిరావు, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠ పురం బృందం ఈదర వెంకటపూర్ణచంద్, పావులూరి రాంబాబు, పట్టణ ప్రముఖులు ఇ.వెంకట్రావ్, ఎల్.సాయి, కె.వాసుదేవనా యుడు, జి.ప్రసాద్, కె.నందకిషోర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు డివి సుబ్బారావు, శివరామకృష్ణ, గుడివాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నాల్గో జాబితాపై ఉత్కంఠ

మూడో జాబితాలో విజయవాడ పార్లమెంట్ నియోజక వర్గం స్థానం అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ టిడిపి ఎంపి కేశినేని నానికి ఖరారు చేస్తూ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇంకా ఐదు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. అంటే విజయవాడ తూర్పుతో పాటు మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. తిరువూరు నియోజక వర్గం అభ్యర్థి మారొచ్చు. రక్షణ నిధి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆతనికి బదులుగా మరొక నేతను అభ్యర్థిగా ఎంపిక చేయనున్నారు. ఇటీవలె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన నల్లగట్ల స్వామిదాస్‌కు తిరువూరు స్థానం ఖరారు కావచ్చని ఆ పార్టీలో చర్చించుకుంటున్నారు. ఎంపి కేశినేని నాని ప్రధాన అనుచరుడిగా గుర్తింపు ఉన్న స్వామిదాస్ ఆ ఒప్పందం మేరకే సిఎం జగన్‌ను కలిసినట్లు సమాచారం. ఆయన 1994, 1999లో రెండు పర్యాయాలుగా ఈ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. తర్వాత 2004, 2009, 2014లో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో ఆయనకు టిడిపి నుంచి సీటు దక్క లేదు. ఆయనకు బదులుగా కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌కు కేటాయించారు. నందిగామ అభ్యర్థి కూడా మరొవ్వని చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మొండితోక జగన్‌మోహన్‌రావు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన సోదరుడు మొండితోక అరుణ్‌కుమార్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఒకే ఇంట్లో రెండు పదవులు ఉన్నాయి. దీంతో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా జగన్‌మోహన్‌రావుకు కాకుండా మహిళకు కేటాయించాలనే ఆలోచనలో సిఎం ఉన్నట్లు చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రత పర్యవేక్షణ విభాగానికి చెందిన ఒక అధికారి బంధువుకు ఈ స్థానం కేటాయించొచ్చని తెలిసింది. అయితే వారు ఆర్థికంగా అంత స్థోమత లేకపోవడంతో సందిగ్ధంలో ఉన్నట్లు సమాచారం. వసంత కృష్ణ ప్రసాద్‌కు బదులుగా మంత్రి జోగి రమేష్‌కు మైలవరం కేటాయించొచ్చనే ప్రచారానికి తెరదించుతూ ఆయనకు పెనమలూరును కేటాయించారు. దీంతో కృష్ణప్రసాద్‌కే ఈ సారి కూడా మైలవరం స్థానం దక్కొచ్చని చర్చ సాగుతోంది. విజయవాడ తూర్పు వైసిపి ఇన్‌చార్జిగా దేవినేని అవినాష్ పని చేసుకుంటున్నారు. ఆయనకే ఈ స్థానం ఖరారు కావచ్చని కొంత మంది నేతలు చెబుతున్నారు. అయితే ఇక్కడ కాపు ఓటింగ్ అధికంగా ఉన్న నేపథ్యంలో కాపు కులానికి చెందిన నేతను బరిలోకి దింపాలనే ఆలోచనలు కూడా ఉన్నాయి. దీంతో వంగవీటి రాధా పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం రాధా టిడిపిలో ఉన్నారు. రాధాను వైసిపిలో చేర్చుకొని విజయవాడ తూర్పు స్థానం ఇచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. మరో వైపు జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా ఉన్న ఉదయభానును విజయవాడ తూర్పుకు, మైలవరంకు దేవినేని అవినాష్‌ను, జగ్గయ్యపేటకు కృష్ణప్రసాద్‌ను బదిలీ చేయొచ్చనే చర్చ కూడా ఆ పార్టీలో జరుగుతోంది.

కాళ్లు దువ్విన కోళ్లు

ఏర్పాటు చేసిన బరులు, పేకాట శిబిరాలకు పెద్ద సంఖ్యలో పందెం రాయుళ్ళు, జూదరులు తరలి వచ్చారు. ఒక్కో బరి వద్ద స్థాయిని బట్టి సగటున అత్యధికంగా రూ.20 కోట్ల నుంచి తక్కువగా 2 కోట్లు చేతులు మారాయి. మచిలీపట్నం మండలం మేకావారిపాలెంలో బీచ్ రోడ్డు పక్కనే మూడు ప్రధాన పార్టీలకు చెందిన చోటా నాయకుల పర్యవేక్షణలో ఒక్కొక్కరు ఒక్కో బరి నిర్వహించారు. మూడు బరులు ఏర్పాటు చేశారు. సంక్రాంతి సంబరాల పేరుతో మూడు పార్టీల నేతల ఫొటోలతో భారీ బ్యానర్లు ఏర్పాటు చేసి రాత్రి పగలు తేడా లేకుండా మూడు రోజులు పందేలు, జూదాలు కొనసాగించారు. ఈ బరుల్లో రూ.12 కోట్లు చేతులు మారాయి. వీటిని అరికట్టడానికి మా ప్రయత్నం మేము చేశామని చెప్పుకునేందుకు పోలీసులు కొద్ది మందిపై కేసులు నమోదు చేశారు. అంగబలం, ధనబలంతో బరులు నిర్వహించిన ప్రధాన పార్టీలకు చెందిన మండల, గ్రామ స్థాయి నాయకులను వదిలిపెట్టి...వారి వద్ద రోజువారి కూలికి పనిచేసే వాళ్లపై కేసులు నమోదు చేసినట్లు చర్చజరుగుతోంది. జిల్లాలో మూడు రోజుల పాటు కోడిపందేలు, పేకాట శిబిరాలు నిర్వహించిన అన్ని ప్రాంతాల్లోనూ నిర్వహించిన వారిని కాదని, నిర్వాహకులు సూచించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

బరులు ఇలా

అవనిగడ్డ మండలం పులిగడ్డ వద్ద , ఘంటసాల మండలం లంకపల్లి, మొవ్వ మండలం కూచిపూడిలో రెండు బరులు, కంకిపాడు మండలంలో నాలుగు, పామర్రు మండలంలో రెండు, పెనమలూరులో ఒకటి, పెదపారుపూడిలో రెండు, తోట్లవల్లూరులో రెండు, పమిడిముక్కలలో రెండు, గుడ్లవల్లేరులో రెండు, గూడూరులో ఒకటి, పెడనలో రెండు, బంటుమిల్లి రెండు, కృత్తివెన్ను రెండు, నందివాడ రెండు, ఉంగుటూరులో రెండు, గన్నవరంలో తదితర ప్రాంతాల్లో భారీగా కోడి పందెలు, పేకాట శిబిరాలను ఏర్పాటు చేశారు.

బరుల్లో నిర్వాహకులకు ఫీజు

బరుల నిర్వాహకుల సమక్షంలో ముందుగా కోడి పుంజులు తీసుకు వచ్చిన ఇరు గ్రూపులకు సంబంధించిన వ్యక్తులు పందెం కుదుర్చుకుంటారు. ఒక్కో కోడి పందేనికి తక్కువగా రూ.5 వేలు, అత్యధికంగా రూ.5 లక్షల వరకు ముందుగా నిర్వాహకుని వద్ద ఉంచుతున్నారు. తర్వాత రెండు పుంజుల కాళ్లకు కోడి కత్తులు కట్టారు. బరిలో వదిలారు. ఒకదానిపై మరొకటి పోరాడే క్రమంలో తీవ్రంగా కత్తిగాటుకు గురైన పుంజులు చనిపోయాయి. కొన్ని పుంజులు పారిపోయాయి. చనిపోయిన పుంజును, పారిపోయిన పుంజులను ఓడిపోయినవిగా పరిగణించారు. గెలిచిన పుంజుల యజమానులకు పందేనికి ఆ వ్యక్తి పందేనికి ఉంచిన నగదుతో పాటు ఓడిన వ్యక్తి ఉంచిన నగదును అందించారు. బరిలో రూ.5 వేల పందేనికి రూ. 500 వరకు వసూలు చేశారు. గతేడాదికన్నా 100 నుంచి 150 అదనంగా పెంచారని పందెం రాయుళ్ళు వాపోతుంటే బరులు అనుమతులకు పోలీసులకు ఎక్కువ చెల్లించామని నిర్వాహకులు చెబుతున్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకంగా స్మృతివనం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ఈ మహోన్నత కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ముఖ్యమంత్రి కార్యక్రమాల పర్యవేక్షకులు తలశిల రఘురాం, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా, ఎంపి కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు గుడివాడలో చంద్రబాబు సభ

జనసేన ఉమ్మడి అభ్యర్థి గుడివాడలో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాస్‌చంద్రబోసు(సురేష్), తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ల సుబ్రహ్మణేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పవతి, నాయకులు గోర్జి సత్యనారాయణ, దానేటి సన్యాసిరావు పాల్గొన్నారు.

సంక్రాంతి పోటీలకు విశేష స్పందన

కంకిపాడులో...

గన్నవరంలో...

బంటుమిల్లిలో...

తోట్లవల్లూరులో...

మొవ్వలో...

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో దారుణ నాగయ్య భ్రమరాంబ ఆవరణలో రెండు రోజులపాటు సిపిఎం గ్రామ కమిటీ నేతత్వంలో ఆటలు, పాటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. దారుణ సత్య ప్రసాద్ మెమోరియల్ సంక్రాంతి ఆటల పోటీలు అత్యంత ఉత్సాహంగా, కన్నుల పండువగా జరిగాయి. సైకిల్ స్లో, రన్నింగ్,లెమన్ స్పూన్, తాడు ఆట, మ్యూజికల్ చైర్స్, తాడు లాగుట, పాటలు, మహిళలకు ముగ్గులు, పిల్లలకు డాన్స్ బేబీ డాన్స్ పోటీలు పెట్టారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు దారుణ కిరణ్ అందజేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పెద్దలు గన్నె వెంకట్రావు, అనుమోలు వెంకటేశ్వరరావు, డి శ్రీనివాసరావు, దారుణ కిరణ్, అవుటపల్లి సాంబయ్య, మల్లంపల్లి జయమ్మ యువకులు అవుటపల్లి రాముడు, సునీల్, రాణి,తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : సిఐటియు, ఐద్వా మహిళా సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో కంకిపాడు సినిమా హాల్ సెంటర్ వెనుక రామాలయం సమీపంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, కంకిపాడు మండల మహిళా సంఘం అధ్యక్షురాలు జి చిట్టికుమారి నాయకత్వం వహించారు. అనంతరం రన్నింగ్ రేస్ లెమన్ అండ్ స్పూన్, కుండ కొట్టడం, మ్యూజికల్ చైర్, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు బహుమతులు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల పేరుతో ప్రభుత్వం కోడి పందాలు పేకాట శిబిరాలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ పేకాట శిబిరాలకు కోడిపందాలకు ప్రభుత్వ అనుమతులు లేకపోయినా అధికార పార్టీ నాయకులు వారి కనుసనల్లో కోట్ల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు తాడంకి దివ్య, ప్రశాంతి, గోట్రూ స్రవంతి, సంఘవి, సంధ్య, మంజు, ఎస్ఎఫ్ఐ మండల మాజీ జిల్లా అధ్యక్షులు కొమ్ము సుకేష్, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ పుల్లయ్య, అనిల్, బాబి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : సంక్రాంతి పండుగ సందర్భంగా బంటుమిల్లి మండలంలోని ములపర్రు గ్రామంలో మహిళా సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, బరువులు ఎత్తడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి కూనపురెడ్డి పార్ధవి, రెండవ బహుమతి బత్తుల మౌనిక ,మూడవ బహుమతి బావిశెట్టి నాగశ్రీలు సాధించారు. బరువులు ఎత్తడంలో మొదటి బహుమతి గౌరిశెట్టి చందు కు, రెండో బహుమతి బి. ఫణీంద్ర కు, మూడో బహుమతి గౌరిశెట్టి నాగ వీరాంజనేయులు సాధించారు. ఈ బహుమతులు గౌరిశెట్టి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు వెంకన్న ,గౌరీశెట్టి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన మనుమరాలు గౌరిశెట్టి మేఘన, చిగురుశెట్టి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు వీరబాబు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం తరపున పర్చూరు ధనశ్రీ ,మాజేటి పద్మ ,మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం తరపున గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్,నాగిశెట్టి చంద్రశేఖర్, మారుబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని జానకిరాంపురం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు, ఆటల పాటలు పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి పూరెల్ల కాంచిన కుమారి, రెండో బహుమతి ఎర్రం శెట్టి సింధు, మూడో బహుమతి పెరుమాళ్ళ హేమ తేజస్విలకు బహుమతులు అందించారు. మహిళా సంఘం మండల కార్యదర్శి మాజేటి పద్మ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పరిచరి ధనశ్రీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు చొప్ప బాజీ తదితరులు పాల్గొన్నారు.

పెనమకూరు లో గ్రామీణ ఆటల పోటీలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని పెనమకూరు గ్రామంలో భారత యువజన సంఘం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ఆటల పోటీలు నిర్వహించారు. చిన్న పిల్లలకు పరుగుల పందెం, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ స్పూన్ మరియు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానంచేశారు. మాజీ సర్పంచ్ మరీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ ఆటల పోటీల బహుమతి ప్రధానోత్సవం లో అతిథులుగా ఎంపీటీసీ మరీదు వెంకట శివ మధు బాబు , వైస్ ప్రెసిడెంట్ చాగంటిపాటి సునీత మరియు పిఎసిఎస్ అధ్యక్షులు బోలెం శ్రీనివాసరావు, మరీదు లక్ష్మయ్య వీరితో పాటుగా భారత యువజన సంఘం సభ్యులు మరీదు మధుసూధన రావు, మరీదు యోహాన్, లుక్కా శ్రీనివాసరావు మరియు మోర్ల సాయి కిరణ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి -అవనిగడ్డ (మొవ్వ)** : సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా,ఎస్ఎఫ్ఐ, ఏపి కౌలు రైతు సంఘం చినముత్తేవి గ్రామ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో దివంగత రాజులపాటి పాండు, బండి వీరయ్య,పోతుల సాంబయ్య లో స్ఫూర్తితో నిర్వహించిన ముగ్గుల, కుర్చీలాట, రన్నింగ్, స్లో సైక్లింగ్ పోటీలకు విశేష స్పందన లభించింది. కూచిపూడి ఎస్ఐ సందీప్ ముఖ్య అతిథిగా, సర్పంచ్ కె.సౌధామిని ,వై.పట్టాబి , రైతు సంఘం నాయకులు మద్దుల బసవయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, ఎం.నాగులు తదితరులు హాజరై విజేతలకు బహుమతులను,పోటీదార్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ సందీప్ ను ఘనంగా సత్కరించారు.**ప్రజాశక్తి-పెడన** : సంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పండుగ నిర్వహించడం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని ఎస్ఐ రవిచంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జింజర్ గౌడ్ పాలెం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 'మన ఊరు మన అభివద్ధి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవిచంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బాల్యం దశ నుంచి విద్యార్థులు మంచి నడవడికలు సాంప్రదాయాలు అలవర్చుకోవడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన సహాయ సహాయం ఏప్పుడు ఉంటుందని ఆయన చెప్పారు.

తెలంగాణా మద్యం పట్టివేత

జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట అడ్డ రోడ్డులో అక్రమంగా విక్రయిస్తున్న తెలంగాణ మద్యాన్ని చిల్లకల్లు పోలీసులు సీజ్ చేశారు. చిల్లకల్లు ఎస్ఐ కష్ణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ రైడ్‌లో పేట అడ్డా రోడ్డుకు చెందిన గూగులోతు శ్రీరాములు అనే వ్యక్తి వద్ద నుండి 52 మద్యం సీసాలను పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : బైకు అదుపుతప్పి వాహన దారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మంగోలు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. మంగోల్లు గ్రామానికి చెందిన బుల్లెద్దు సైదులు (45) తండ్రి సత్యం రామచంద్రాపురంలో కుటుంబంతో నివసిస్తున్నాడు. సోమవారం సాయంత్రం రామచంద్రపురం నుండి మంగోలు బైక్‌పై వస్తుండగా ఎన్ఎస్పి కాలువ దగ్గర అదుపుతప్పి రెండు విద్యుత్ స్తంభాల మధ్య ఢీకొనటంతో సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. మతునికి భార్య, పిల్లలున్నారు. పండగ రోజు రామచంద్రపురంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరాలు సామాజికవర్గంవారు అన్నిరంగాల్లో అత్యున్నతస్థాయికి చేరాలని ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జీ) పిలుపు నిచ్చారు. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ నగరాలు సంఘం కార్యాలయంలో సోమవారం నిడుమోలు వెంకట సుబ్బారావుచే రచించబడిన 'నూతన సంవత్సరం - 2024 క్యాలెండర్' ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాయన బాబూజీ (బాబ్జి) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, సుదూర ప్రాంతాలలో ఉన్న నగరాల సామాజిక వర్గంలోని ప్రతి వ్యక్తి తమ శక్తిసామర్థ్యాలతో తాము పనిచేస్తున్న రంగాలలో అత్యున్నత స్థాయికి చేరుకొని, నగరాల సామాజిక వర్గం యొక్క స్థాయిని ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకొనివెళ్లాలని కోరారు. ప్రెసిడెంట్ బాయన బాబూజీ (బాబ్జి)తో పాటుగా జనరల్ సెక్రటరీ పోతిన వేంకటేశ్వరస్వామి, ట్రెజరర్ రాజగిరి సోమేశ్వరరావు, పెద్దలు బెవర సూర్యనారాయణ, ముదిలి మోహనరావు, అరసవిల్లి అప్పారావు , బంకా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాయన బాబ్జీ తదితరులు

నిబంధనలు బేఖాతర్

- అనధికార అనుమతులతో విద్యుత్ శాఖ లీలలు

బ్రహ్మపురంలో ఓ విల్లా వద్ద మున్సిపల్ స్థలంలో నిర్మించిన ట్రాన్స్ఫార్మర్

ప్రజాశక్తి-పెడన : విద్యుత్ శాఖలో అధికారుల లీలలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. పైసలిస్తే చాలు నిబంధనలను తుంగలోకి తొక్కి అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి గతంలో ఒకరిద్దరూ మృతి చెందగా పలువురు గాయపడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అయినప్పటికీ వారి పనితీరు మారకపోవడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ అధికారులు బడాబాబుల వద్ద నుంచి భారీగా ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇందుకు అడ్డగోలుగా ట్రాన్స్ఫార్మర్లు మున్సిపల్ స్థలాల్లో నిర్మించడమే కారణంగా తెలుస్తోంది. పట్టణ ప్రధాన రహదారి, పెడన నుండి గూడూరు వెళ్లే రహదారిలో ఉన్న విల్లాలకు, షాపింగ్ కాంప్లెక్స్ లకు బడా బాబుల గహాలకు విద్యుత్ వినియోగం అధికంగా ఉపయోగిస్తారు. వీటికి ఆయా కేటగిరీల బట్టి ట్రాన్స్ఫార్మర్లు బిగించాల్సి ఉంది. అయితే ఈ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం యజమానుల స్థలాల్లోనే నిర్మించాలి. కానీ పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ మినహా మరో రెండు మూడు చోట్ల మాత్రమే ప్రైవేట్ స్థలాల్లో ఈ ట్రాన్స్ఫార్మర్లను బిగించారు. మిగిలిన అన్నిచోట్ల మున్సిపల్లీ స్థలాల్లోని వీటిని నిర్మించారు. ఈ ట్రాన్స్ఫర్ నిర్మాణానికి చతుర్భుజం ఆకారంలో 45 అడుగుల స్థలం నిర్మాణానికి కావాలి. అయితే యజమానుల సొంత స్థలాల్లో భవన నిర్మాణాలు నిర్మాణాలు చేపట్టేసి ఈ ట్రాన్స్ఫార్మర్ బిగించేందుకు ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ తతంగం అంతా చూస్తున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదే అదునుగా భావించి విద్యుత్ శాఖ సిబ్బంది ఆమ్యామ్యాలకు పాల్పడి మున్సిపల్ స్థలాల్లోని వీటిని నిర్మాణం చేస్తున్నారు. గతంలో ఎస్బిఐ బ్యాంక్ బయట ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ శాఖ తగిలి ఇద్దరు యువకులు మతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. వీరి మృతికి విద్యుత్ , బ్యాంక్ అధికారులు కారణమని వారిపై కేసులు కూడా నమోదు అయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ విద్యుత్ శాఖ కింది స్థాయి అధికారులు పనితీరు మాకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుని ఎంతో విలువైన మున్సిపల్ స్థలాలను కబ్జాలకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

ఈ ఆక్రమ కట్టడాలు విద్యుత్ కనెక్షన్లు విషయంపై పెడన విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ జయరాంను వివరణ కోరగా ట్రాన్స్ఫార్మర్లు బిగించేటప్పుడు ఆ స్థలం ప్రైవేట్ యజమానులదని చెప్పారనీ అన్నారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్ బిగించిన ప్రదేశం మున్సిపాలిటీకి చెందినది అయితే ఆ శాఖ అధికారులు నోటీసులు ఇస్తే తక్షణమే కనెక్షన్ తొలగిస్తామని వివరణ ఇచ్చారు.

యథేచ్ఛగా కోడిపందేలు

బరుల వద్ద ఏరులై పారిన మద్యం
జూదక్రీడల నిర్వహణ
లక్షల్లో చేతులు మారిన నగదు

మైలవరంలో తలపడుతున్న పందెం కోళ్లు

కంచికచర్లలో బరి వద్ద ఆట, పంచాయతీ వాటర్ ట్యాంకర్

ప్రజాశక్తి - మైలవరం : సంప్రదాయం ముసుగులో మూడు రోజులు పాటు కోడిపందాలు యథేచ్ఛగా సాగాయి. మండలంలోని మైలవరం, వెల్లడం, మోరుసుమల్లి, సంద్రగూడెం తదితర గ్రామాల్లో కోడిపందాలతో పాటు కోసాట, గుండాట, తదితర జూద క్రీడలు యథేచ్ఛగా నిర్వహించారు. పోలీసులు మూడు రోజులపాటు పందాల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. లక్షలాది రూపాయలు చేతులు మారాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు నుంచి వచ్చిన కొంతమంది మూడు రోజులపాటు మండలంలో జరిగిన కోడిపందాలను వీక్షించారు. ఫ్లడ్‌లైట్లు వెలుతురులో అర్ధరాత్రి వరకు కోడిపందాలు నిర్వహించారు. చివరి రోజు అయిన మంగళవారం కూడా రాత్రుల వరకు కోడిపందాలు సాగాయి. **జగ్గయ్యపేట:** మండలంలోని చిల్లకల్లు, షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు, బూదవాడ, అనుమంచిపల్లి, గంఢ్రాయి, పట్టణంలోని సత్యనారాయణపురం, విష్ణు ప్రియనగర్‌లలో సోమవారం, మంగళవారాల్లో కోడిపందాలు జోరుగా నిర్వహించారు. కోడిపందాలలోని తెలంగాణ రాష్ట్రం ఖమ్మం, సూర్యాపేట జిల్లా నుండి సైతం విచ్చేసి కోడిపందాలు నిర్వహించారు. ఈ పందేలలో లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తుంది. కోడి పందేల వద్ద భారీగా కార్లు బైకులు రావడంతో ఆ ప్రాంతమంతా తిరునాళ్ల వాతావరణం నెలకొంది. కోడిపందాలతో పాటు పేకాట, లోపల బయట, గుండ్లాట వంటివి నిర్వహించారు. ఈ కోడిపందాలలో మద్యం అమ్మకాలు జోరుగానే సాగాయి. ఇంత తతంగం జరుగుతున్న పోలీసులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం. సంక్రాంతి పండగ ముందు కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన పోలీసులు, అధికార యంత్రాంగం కోడిపందాల నిర్వహణపై మిన్నకుండి పోయారు. **తిరువూరు :** సంక్రాంతి పండగను పురస్కరించుకుని మూడ్రోజుల పాటు నిర్వహించిన కోడి పందాలు, ఇతర జూదాలు పోలీసుల, రెవెన్యూ అధికారుల సహకారంతో విజయవంతంగా ముగిశాయి. వందలాది కోడి పుంజులు రక్తం మడుగులో గిజ గిజా కొట్టుకుని మతి చెందగా రూ.కోట్లాది సొమ్ము చేతులుమారింది. తిరువూరు పట్టణ పరిధిలో రెండు చోట్ల, మండలంలో మల్లెల, కాకర్ల గ్రామాల్లోని మామిడి తోటల్లో పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పశ్చిమ గోదావరి జిల్లా నుండి కూడా జూద గాళ్లు, ప్రేక్షకులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. పగలు కోడి పందాలు, వివిధ రకాల పేకాట, రాత్రి వేళలో కూడా పేకాట పెద్ద ఎత్తున నిర్వహించారు. **కంచికచర్ల :** సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ క్రీడలు పేరుతో నందిగామ నియోజకవర్గంలో మూడు రోజుల పాటు కోడి పందాల బారులు యథేచ్ఛగా సాగాయి. అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండతో, సివిల్ డ్రస్‌లో పోలీసుల పహారాలో మూడు రోజుల పాటు సాగిన కోడి పందాలు, గుండాట, లోనా బైటా, మద్యం అమ్మకాలు ద్వారా 3 కోట్ల రూపాయల పైగా చేతులు మారినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రముఖుల కనుసన్నల్లోనే జరిగినట్లు తెలుస్తోంది. కంచికచర్ల మండలం గండేపల్లి, నందిగామ మండలం ఐతవరం, పల్లగిర రోడ్డులో, చందర్లపాడులో మామిడి తోటల్లో ప్రత్యేకంగా వేసిన సెట్టింగ్స్, ఫ్లడ్‌లైట్లు మధ్య కోడి పందాలతో పాటు గ్యాంబ్లింగ్ జూదాలు సాగాయి. సంక్రాంతి క్రీడల పేరిట నియోజకవర్గంలోని పేద ప్రజల బలహీనతలు ఆసరా చేసుకుని వారిని మాయచేసి దోచుకునేందుకు అధికార పార్టీ నాయకులు, సంబంధించిన అధికారులు ఏకమై ఈ బరులు నిర్వహించినట్లు ప్రజలు ఆరోపించారు. మూడు రోజులుగా వచ్చిన సొమ్మును సాయంత్రం బరుల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, సంబంధించిన అధికారులు వాటాలు వేసుకొని పంచుకున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. కోడి పందాల బరుల నిర్వాహకులు బరుల వద్ద పలువురిపై దాడులు చేసినా పక్కనే సివిల్ డ్రస్‌లో ఉన్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూడకపోవటం దారుణమని బాధితులు ఆరోపించారు. బరుల వద్ద గ్రామ కార్యదర్శుల అనుమతి లేకుండా ఆయా పంచాయతీలకు చెందిన వాటర్ ట్యాంక్‌లు కూడా నిర్వాహకులు వాడుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ప్రజలు విమర్శిస్తున్నారు. హైదరాబాద్ – విజయవాడ వైపు వాహనాలను కీసర టోల్ గేట్ వద్ద తనిఖీలు చేసి, నాలుగైదు మద్యం సీసాలు తీసుకువచ్చే వారిని పట్టుకొని కేసులు నమోదు చేసే పోలీసులు, కోడి పందాల బరుల వద్ద యథేచ్ఛగా తెలంగాణ మద్యం అమ్మకాలు జరిపే వారిపై, పేకాట, గుండాట లాంటి గ్యాంబ్లింగ్ నిర్వాహకులపై వారి ప్రతాపం ఎందుకు చూపలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. **వత్సవాయి :** ఆకర్షణీయమైన ఆఫర్లతో పేదవారికి గాలం)హిందువులకు పెద్ద పండుగలలో జనవరిలో వచ్చే సంక్రాంతి కొందరికి లక్షలు, కోట్లు చేతులు మారుతున్నాయి. ప్రతి సంవత్సరం లాగానే అనుమతులు లేవంటున్న అధికారులు పందేలు జరుగుతున్నా మాకే తెలీదన్నట్లు ఊరుకున్నారు. మంగొల్లు, వత్సవాయి గ్రామాలలో బరులు సిద్ధం చేసిన నిర్వాహకులు గుండాట, లోపల బయట, చిన్న బజారు పెద్ద బజారు, కోతముక్కలతో పాటు నోరులేని మూగజీవాలకు కత్తులు కట్టి కోడి పందాలు వేశారు. బరులలో తెలంగాణ మద్యం ఏరులైపారుతోంది.

వత్సవాయిలో కోడిపందెం దృశ్యం

తిరువూరులో కోడిపందాల బరి

జగ్గయ్యపేట

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాపులర్ షూమార్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : సింగ్‌నగర్‌లోని 58వ డివిజన్‌లో 150 మంది మహిళలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో కృష్ణా హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ డివిజన్ కమిటీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీరామనేని సాయి ఆశయాలు ఆదర్శం

ప్రజాశక్తి - నందిగామ : డివైఎఫ్ఐ నాయకులు శ్రీరామనేని సాయి శ్రీనివాస రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని కొనసాగిస్తామని వక్తలు పేర్కొన్నారు. కమ్మవారి పాలెం గ్రామంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు శ్రీరామనేని సాయి శ్రీనివాసరావు 23వ వర్ధంతి నిర్వహించారు. సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిపిఎం నాయకులు కటారపు గోపాల్ పాల్గొన్నారు.

త్రిపురనేని వర్ధంతి

విజయవాడ : కవిరాజు త్రిపురనేని 81వ వర్ధంతి సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం అరసం ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న కవిరాజు విగ్రహం వద్ద నివాళులర్పించారు. సాహిత్య వేత్తలు, హేతువాదులు హాజరయ్యారు. ప్రముఖ సాహితీవేత్త గోళ్ళ నారాయణరావు ముందుగా త్రిపురనేని విగ్రహం మీద శాలువా, కండువా కప్పి నివాళులర్పించారు. కమ్యూనిస్టు నేత సుందరయ్య తన పేరులో రెడ్డి అనే పదాన్ని తొలగించినట్టుగా, త్రిపురానేని తన పేరులో ఉన్న చౌదరి అనే పదాన్ని తొలగించారని అన్నారు. ఆనాటి సమాజంలో వేళ్ళూనుకుని ఉన్న అంధ విశ్వాసాలు, అంటరానితనం నిర్మూలనలో సంఘ సంస్కరణ ఉద్యమాన్ని ధైర్యంగా ముందుకు నడిపించిన అరుదైన వ్యక్తి అని తమిళనాడులో పెరియార్ లా తెలుగు నాట నాస్తిక ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు. ప్రముఖ నాస్తికులు మోతుకూరి అరుణ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మూఢ నమ్మకాల మీద మత పరమైన అంశాలల్లో, లేదా నిజాన్ని నిర్భయంగా మాట్లాడితే ప్రశ్నిస్తే నేడు తల నరికేస్తామని వార్నింగ్‌లు దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. అరసం ప్రధాన కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్, ఎక్స్ రే సాహితీ సంస్థ కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు మాట్లాడుతూ సూత పురాణం సంభూక వధ, వివాహ సంస్కరణల మీద అనేక పుస్తకాలు రాశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు నాయకులు త్రిపురనేని గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో హేతువాది డి.భాస్కర రావు, జర్నలిస్టు సువర్ణకంటి రాఘవరావు, యువజన సమాఖ్య కార్యదర్శి లంకె సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త అల్లుడికి 185 రకాల వంటలతో విందు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సంక్రాంతి సందర్భంగా విజయవాడలోని ఓ కుటుంబం తమ అల్లుడికి 185 రకాల ఆహార పదార్థాలతో కూడిన రాజ విందును అందించి సంక్రాంతిని జరుపుకుంది. విజయవాడలో ఇటీవలి సంవత్సరాలలో ఒక కుటుంబం తమ అల్లుడికి అందించిన ఆహార పదార్థాల సంఖ్య అత్యధికం. ఈ రకమైన ఆహారాన్ని సాంప్రదాయకంగా గోదావరి జిల్లాలలో వడ్డిస్తారు, ఈ ప్రత్యేక విందు విజయవాడలో మొదటిసారి. ఇందులో కూరలు, పొడులు, శాఖాహారం, మాంసాహారం, స్వీట్లు, పండ్లు, ఇతర రకాలు వంటి అనేక రకాల వంటకాలు ఉన్నాయి. మకర సంక్రాంతి సందర్భంగా కొత్తగా పెళ్లయిన జంటలు తమ అత్తగారి ఇంటికి మొదటిసారిగా వచ్చినప్పుడు ఇలాంటి విపులమైన భోజనం వడ్డించడం ఆనవాయితీ. సంక్రాంతి నాడు, ప్రత్యేకించి మూడో రోజు, అంటే కనుమ నాడు, అల్లుడులకు గొప్ప విందు పెట్టడం ఆంధ్రప్రదేశ్‌లోని చాలా ఇళ్లలో దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోంది. గోదావరి జిల్లాల వంటకాలు, ప్రత్యేకించి దాని విస్తత వైవిధ్యం కూడా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. అయితే ఈ తరహా విందులు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో తొలిసారి. విజయవాడలోని పటమట వద్ద దర్శిపేటలో నివాసముంటున్న కొక్కుర వెంకట శేష ఈశ్వరరావు, లక్ష్మీకుమారి దంపతులు ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ 14న గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన గోపీచంద్ అనే వ్యక్తికి తమ కుమార్తె వీణా సాహితిని ఇచ్చి వివాహం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటికి కూతురు, అల్లుడు వచ్చిన సందర్భంలో అల్లుడు చాలా ఆశ్చర్యపోయేలా ఈ విందు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.